

# డవున్ విత్ ది గ్యాస్ స్టవ్

-హాస్యరూపకం

పురాణం సుబ్రహ్మణ్యశర్మ

సూర్యా : అబ్బ వర్షమే- తువ్వాలందుకో- ఏదీ యిలారా ఈ చొక్కా వూడి రావటం లేదు. కొంచెం సాయం చెయ్యి. హె హె హె - ఉహూ

హూ (పళ్ళు బిగపట్టి మూలుగుతాడు)

సుం : (పర్రున చొక్కా చిరిగినప్పుడు) చూశారా నేనంటున్నాను కొంచం నెమ్మదిగా తీయండని- పర్రున చొక్కా చిరిగింది. పది రూపాయల చొక్కా.

సూ : నా బొంద - విన్ను సాయం రమ్మనడమేంటి? చొక్కా చింపావు. ఆ క్రిందపడ్డ పెన్నూ కాగితాలూ పర్సూ, తాళంచెవులు అందుకో. అవీ తడిపిచ్చావా?

సుం : ఏమిటండీ ఈ ఉత్తరం? ఎన్నాళ్ళయిందొచ్చి——

సూ : ఏమిటా మూతితిప్పడం నువ్వూను గ్యాస్‌స్టవ్ డబ్బుకట్టి తీసికెళ్ళండని వచ్చింది కార్డు అనగా శుభలేఖ.

సుం : మరి ఏమిటి ఆలస్యం? ఎందుకు చెప్పలేదు నాకు?

సూ : మా ఆఫీసులో కామేశ్వరిగారని ఒక ఆడ ఆఫీసరుంది. హైదరాబాద్ నుంచొచ్చింది. ఆవిడకి గ్యాస్‌స్టవ్ అర్జంటుగా కావాలట. మనదావిడకిచ్చి ఆవిడది మనం తీసుకొందాం తర్వాత.

సుం : మనదావిడకిచ్చి ఆవిడది మనం తీసుకుందాం (వెక్కిరిస్తుంది) ఆవిడ ఉద్యోగంకూడా మీ కిద్దాం దేమో కనుక్కోండి. (కోపంగా అంటుంది)

సూ : అంత కోపం దేనికి త్రిపురసుందరీ! యిప్పుడు మూడు వందలు కావాలి. రడీగా మనదగ్గర లేదు. డిఫిషిట్ ఫైనాన్స్.

సుం : మనదగ్గర ఎప్పుడుండి ఏడిపించి లెండి డబ్బు. మనవి వెధవ మొహాలు. ఓ ముద్దూ ముచ్చట కూడానా?

సూ : మనవి వెధవ మొహాలంటున్నావు నాదికూడానా? మీ వాళ్ళవేనా?

సుం : గ్యాస్‌స్టవ్వో గ్యాస్‌స్టవ్వోనని నేను కలవరిస్తూంటే, ఇన్నాళ్ళకి దివస్తే దాన్ని మరొకరికిచ్చేస్తే, నా మనస్సెంత కష్టపడుతుందనైనా ఆలోచించారు కాదు. ఎవరండీ ఆ కామేశ్వరి? తిరగలి దిమ్మకు కళ్ళూ కొట్టినట్లు మొహమూ, పిప్పళ్ళబస్తాలా వొళ్ళూ కాళ్ళలా ధన్ ధన్ మంటూ నడుస్తుంది ఆవిడేనా?

సూ : ఛా- వూరుకో- ఆవిడ సన్నగా పొడుగ్గా, తెల్లగా- కోమలంగా.

సుం : ఓహో! షోకుపిల్లి ఆ కామేశ్వరా? దానికి నా మొగుడే లోకువగా దొరికాడా, నా గ్యాస్‌స్టౌ కావలసొచ్చిందా? (ఆవేశంగా)

డబ్బులేకపోతే నా గాజుల జతయినా అమ్మి గ్యాస్ పొయ్యి కొంటానుగాని ఈ ఛాన్సు నేనా దులుకోను. ఈ అవమానం నేను సహించను.

సూ ; గ్యాస్ పొయ్యి కోసం మంగళ సూత్రాలయినా అమ్మేలాగున్నావ్. ఈ రోజుల్లో నీలాటి అమ్మతల్లులు స్టెయిన్‌లెస్ స్టీలుసామాను కోసం, ప్రెషరు కుక్కరు, సోఫా సెట్టు కోసం. గ్యాస్ పొయ్యికోసం కట్టుకున్న వాణ్ణయినాసరే నడివీధిలో నిలబెట్టి అమ్మేసేలాగున్నారు.

సుం : (నవ్వుతూ-వెటకారంగా) మిమ్మల్నెవరు కొంటారండీ - నేనంటే తెలివి తక్కువగా కట్టుకున్నాను గానీ—

సూ ; అందుకే చెక్కా చింపావుగా- అది సరేగాని గ్యాస్‌స్టవ్ ఎక్కడ పెడదామని నీ ఉద్దేశ్యం?

సుం : ఇప్పుడు దేవుడు గూడుంది చూశారూ. అందులో మీరు నేనూ కూర్చోవచ్చు అంత పెద్దది. దేవుడి సింహాసనాన్ని అక్కణించి తీసేసి, ఇదివరకు కిరసనాయిలు డబ్బా పెట్టే గూట్లో దేవుణ్ణి పెడతాను. ఆ పెద్ద గూట్లో సిలెండరూ గ్యాస్ పొయ్యీ చక్కాపడతాయి.

సూర్యా : బావుంది అయిడియా కాని దేవుణ్ని కదిపితే ఏమన్నా కీడు తగులు తుందేమో ఆలోచించు.

సుం : దేవుడెక్కడ లేడు. మీలో లేడా నాలో లేడా గ్యాస్ పొయ్యిలోనూ దేవుడున్నాడు దేవుడంత మీలాగా ఆలోచిస్తాడంటారా. మనం ఆ గూట్లో గ్యాస్ పొయ్యి పెడితే

సూర్యా : ఆ దేవుడే కామేశ్వరి గారిలో దూరి మన గ్యాస్ పొయ్యి అడిగించాడేమోనే కొంచెం ఆలోచించు.


సుం : ఇహ ఆలోచన్లు అనవసం

---

● చాలా నెమ్మదిగా వెళుతున్న రైలును చూసి, విసుగెత్తిన ఒక ప్రయాణీకుడు ఇంజన్ డ్రైవర్ దగ్గరకు వెళ్ళి "మీరు ఇంతకంటె వేగంగా వెళ్ళలేరా! అని అడిగాడు.

"వెళ్ళగలను కానీ నేను డ్రైవర్ని కదూ? రైలుతో పాటు ఉండాలి!" అని సమాధానమిచ్చాడు డ్రైవరు.

—రంకిరెడ్డి రాము. కాకినాడ-3'




మండీ మీకు కామేశ్వరి గారి ఫేవర్ కావాలో నేను కావాలో ఆలోచించు కోండి గాజులమ్మ యినా గ్యాస్‌స్టవ్వూ ప్రెషర్ కుక్కరూ, రొట్టెపళ్లెం. ఎలక్ట్రిక్ రుబ్బురోలూ కొని. తీరాల్సిందే. సోఫా సెట్టూ గాడ్రెజ్ బీరువా, డన్‌లప్ పరుపులూ, డబల్ బెడ్ కాట్స్, కర్టెన్‌లూ, టేపురికార్డరూ లేకుండా సంసారం వేమిటి?

సూ : చిన్న బంగళా, బుల్లి కారూ, టెలిఫోన్ కూడా ఆడుగు మర్చిపో యూవే. "నేను అప్పర్ డివిజన్ క్లర్క్‌ననుకుంటున్నావా అప్పర్ క్లాస్ అరిస్టోక్రేటు" ననుకొంటున్నావా? మనకున్నదేదో వున్నది లేనిదేదో లేదు. డబ్బులేనివారికి కోరిక లెక్కువని మనకెందుకు ఇవన్నీ 'లక్షాధికారైన లవణమన్నమెకాని మెరుగు బంగారంబు మింగబోరు' తెలుసా? 'పరిపూర్ణ సుఖమ్ము అధికబాధలకొరకే' — యివన్నీ వున్నాక యిక మొగుడే విటి. డాన్ క్విగోజెలాగ- నాన్సెన్స్ వీణ్ణికూడా మార్చెయ్యాలనిపించవచ్చు. అహ, అనా

నవికాదు. నువ్వు బాగా ఆలోచించు. ఇప్పుడీ గ్యాసుస్టవ్ వ్యవహారమే వుందనుకో- దీని వెనకాతల ఎంత అన్‌టోల్డు మిజరీ వుంటుందో నీకేం తెలుసు? సుఖం వెంటే దుఃఖం. దుఃఖం వెంటే సుఖం అన్నారు పెద్దలు. చొక్కా-చింపావు. ఇంకా ఏం చేస్తావోనని డడగా వుంది నా మట్టుకు నాకు.

సుం : అవును.

సూ : ఇక దీన్ని ధరించకపోవటంసుఖం కాదా. ఈ దిక్కుమాలినచొక్కా-తో పనుండదు. ఆలోచిస్తే యిది సుఖమే-

సుంద : మరి గ్యాసు పొయ్యి కొనడం మానేస్తే?

సూ : నీ చేతి బంగారుగ జులు నీ దగ్గరే వుంటాయి. అదిగాకుండా పెళ్ళాం చేత గాజులమ్మించాడు వెధవ అని లోకం అనకోకుండా వుంటుంది. నాకూ నీకూ క్రెడిటూ-

సుం : అంతేగాని మీ ఆఫీసరు కామేశ్వరి ప్లీజయిపోతుందని మీక్యాగా ఓకి- అ మాట చెప్పరు? గడుసుతనమంటే మీదే-

సూ : ఆవిడ ప్లీజయితే ఎవరిక్కావాలి. కాకపోతే ఎవరిక్కావాలి? ఆవిడే మన్నా నా మేనత్తకూతురా? నా పెళ్ళావా- ప్రేయసా?

సుం : మరి ఆవిడకి నా గ్యాసు పొయ్యికి కార్డు వచ్చిందని ఎలా తెలిసిందో?

సూ : ఆవిడే కబురంపించింది 'ఫలానా స్టేటుమెంటు పూర్తయిందా అంటూ- తలపట్టుకుని వెళ్ళాను. తలనొప్పి అడ్వర్‌టైజుమెంటులా వున్న నన్నుచూసి ఏవిటలాగున్నారని పరామర్శ చేసింది. గ్యాసు పొయ్యికి కార్డొచ్చింది ఇప్పుడు దగ్గర డబ్బులేదు. ఇంట్లో మా ఆవిడ నెలలునిండి వుంది. దీనికీ దానికీ వో అయిదువందలు అప్పు కావాలి అందువల్ల స్టేటుమెంటు ప్రక్కన పెట్టి అప్పుగురించి ఆలోచిస్తున్నాను అన్నాను.

సుం : నాకు నెలలు నిండాయనిచెప్పారా? ఇదేం న్యాయం- నేను మామూలుగానే వున్నానుగా?

సూ : ఊరికే డ్రమెటిక్ ఎఫెక్టుకోసం. ఆ స్టేటుమెంటు ఎందుకు చేయలేదని తిడుతుందేమోనని అలా చెప్పాను. అంతమాత్రం చేత ఆవిడ నీకేమీ సూడిదలు పట్టుకు రాదులే- భయపడకు.

సుం : ఏమండీ. చెట్టంత మగాడ్ని పట్టుకుని తిడుతుండటండి ఆ డ ది. ఎంత ఆఫీసరయితే మట్టుకు-

సూ : నువ్వు చొక్కా చింపగా లేపిది. ఆవిడ తిడితే సిగ్గా మాకు. నవు కరీ అంటే తలమ్ముకున్నాక మాటలు పడక తప్పదు. ఏదో దులిపేసుకు తిరుగుతాం. ఎవ్విరి కోజ్ ఫిల్ హేపిట్సు థ్యాక్స్. లైఫ్ ఈజ్ లైక్ దట్ మైడియర్ సుందరీ—

సుం : పూల్, గల్ అనికూడా అంటుం టారండీ ఆవిడకోపం వస్తే?

సూ : ఛఛ- అలా అనదు. మీకు బుద్ధి లేదేమండీ? ఇంత తెలివి తక్కు వగా రాస్తారా? ఏ కాలేజీలో చదు వుకొన్నారు? ఎప్పుడూ ఈ ఉద్యో గంలోనే వుండిపోదామనివుందా మీకు అది సాధిస్తుంది.

సుం : నాలాగే అన్నమాట-

సూ : నువ్వు సూపర్ బాస్‌వి

సుం : ఆవిడ పెళ్ళిచేసుకోలేదా?

సూ : ఏదో అప్పు విన్నాను.


సుం : అలా చెప్పండి అందుకే మీరా డకి గ్యాసుపొయ్యి యిచ్చి పెంప చేసుకోవాలనుకొంటున్నారు అవునా? నా దగ్గర దాచకండి.

సూ : అనుమానానికియిది అంతస్తూ అదీ చూడాలి. ఆవిడ పరమ పతి వ్రత విత్ గిల్ట్ లెటర్సు.

సుం : మొగుడు లేడంటున్నారు? మరి పతివ్రతెలాగవుతుందండీ?

సూ : వాళ్లే నీ పేకాకోళం- మనం గ్యాస పొయ్యి యివ్వకపోతే మరిక అం దకి గ్యాసుపొయ్యిలే దొరకవా ఆఫీసరు- యిలా పోసు చేస్తే అలా కడుచుకుంటూ వస్తుం... వస్తుపు గు ద్రాతికి కాళ్ళువచ్చి గునగున నడిచెన్ అన్నట్లు.

సుం : అయితే మీరు మాట్లాడక పూర కోండి చల్లగా గ్యాస్ పొయ్యి కొన్నాక ఉప్పు సత్యనారాయణ వ్రతం వేంకటేశ్వర దీపారాధన చేసుకుందాం.




Bensons-2141 TEL

సూ : ఎందుకూ మీ వాళ్లు బట్టలు పెద తారా పీటలమీదకూచుంటే.

సుంద : మీకు తెలీదు. పేద పొయ్యికి కూడా పూజచేస్తారు. యంత్రం అంటే శక్తి. శక్తిని తెచ్చిఇంట్లో పెట్టుకున్నాక కీడు జరక్కుండా శాంతికి చిన్నచిన్న పూజలు జర పాలి. అది ఆడవాళ్ళ ఆచారం. ఇ జిక్కూ. మరి మాట్లాడకండి

సూ : (డ్రమెటిక్‌గా) కొనడం ఖాయం అన్నమాట ప్రేయసీ!

సుం : నాథా! విరయంబైన విబద్ధమైన ధరణీ విర్మూలనంబైన. దుర్మర ణంబైన, కుఠాంతమైన విజముగా రావిమ్ము కావిమ్ము వో హరియైన కహాయుండైన నీరజభవుండభాగ్య తుండిన- వో తిరుగన్ నేరదు నాదు జిహ్వా వినుమా దీవర్య వేయే టికిన్.

సూ : అహ్వో- వన్స్‌మోర్! బలివక్ర వర్తే బలిచక్రవర్తి. మాసుందరే సుందరి.

* *

సుం : (బిగ్గరగా) ఇదిగో ఈ గ్యాసు పొయ్యి ఆరి వచ్చింది.

సూ : మనదగ్గర గ్యాసు ఉంది గావి. దానితో పొయ్యి వెలగదు. పైగా ఆదివారం. నెలచివర. అప్పుడే నీ గ్యాసుపొయ్యికి నెలతప్పిందా?

సుం : ఫోన్‌చెయ్యండి అలా వీధిలో వెళ్ళి-

సూ : యిప్పుడు దీనిమొహాన్ని ఇరవై మూడు రూపాయలు తగలెయ్యాలి విశ్వకుడుముల్లా.

సుం : నెమ్మదిగా మాట్లాడండి. చుట్ట లకు వినపడగలదు. కాఫీ నీళ్ళ యిలా పెట్టానో లేదో అలా అ తగలడింది పగబట్టినట్లు కొంచ సిలిండర్‌ని కదపండి. వానరాకడ గ్యాసు పోకడ తెలియదన్నారు.

సూ : ఏవిటి ఆ సిలిండర్ని అటూ ఇటూ కదిపి దోలు వాయించమంటావా విన్నావుకాదు. కిరసనాయిలు స్టవ్ వాలే మనకి- ఒక బాయ కిరస నాయిలుతో రెండుగోజుల వంట కాఫీలు, టిఫిన్లు అయిపోయే మనకి. నాటి రోజులిక రావి నెచ్చెలా (నిట్టూరుస్తూ) యి వచ్చాక స్నానానికికూడా కాగుతో నీళ్ళు దానిమీదే పెట్టి గ్యాసు అ గొట్టేశావు. వద్దంటే విన్నావు కాదు.

సుం : పోనీ గ్యాసు అప్పుడుగుదామవా అంటే అదేవన్నా బొగ్గు అప్పించ్చుకున్నట్లుకాదే- యింట నిండా చుట్టాలు రైల్వేజంక్షనల్లే. వంటంతా ఎలా అవుతుంది? ఏది దారి? రావే ఈశ్వరా, కావవేవరద సంరక్షించు భద్రాత్మకా!

సూ : నేన్చెప్పినట్టు చెయ్యి. మూడు ఇటుకరాళ్లుపెట్టి. పాత మడత మంచం విరగ్గొట్టి పొయ్యిలో పెడితే. ఈ రోజుకీ. రేపటికీ కూడా కానీ ఖర్చులేకుండా వంట యిపోతుంది. గొద్దలిపట్రా. మంచం విరగకొడతా- మడత మంచం కల్చర్ నశించాలి

సుం : మడతమంచం పొయ్యిలో పెడతారా? ఇల్లంతా పొగయిపోతుంది. పైగా పనిమనిషికూడా గ్యాసు పొయ్యి అంటయితే తోముతానం దిగాని, పొయ్యిమీద వండేగిన్నెలు మాడిస్తే అది తోమదు. లేబరు ట్రబులు.

సూ : మా తమ్ముడి పెళ్ళానికి యిచ్చే శాను మేం వాడటంలేదంటూ?

సూ : అయితే యిప్పుడు వంటచెయ్యడా నికి యింట్లో అగ్గిపెట్టె మాత్రం వుందంటావ్?

సుం : ఏదో ఉపాయం చెప్పండి. నాకు కాఫ్నా ఆడటం లేదు యింకా కాఫీయేనా కాలేదు. వాళ్లు నిద్ర పోతున్నారు.

సూ : గ్యాసయిపోయిందని చెప్పేద్దాం. వాళ్ళే వెళ్ళిపోతారు.

సుం : పురుషప్రయత్నంచేసి సిలిండరు తెప్పించలేరా?

సూ : అదేదో నువ్వేచేద్దూ

సుం : అయితే ఓ పని చేయండి షర్టు వేసుకుని లాంతరు స్థంభం దగ్గర కెళ్ళి కాన్స్పెప్పు పిలవకండి. గ్యాసు సిలిండర్లు వేసుకొని వాన్ వెడుతుంటే దాన్ని ఆపుచేసి వాడిదగ్గర బిల్లులుంటాయి యిల్లు మారాం అని చెప్పేస్తే ఎవరిదేనా మనకి యిస్తాడు. వాణ్ణి బోల్తాకొట్టించటం మీ వంతు. ఆపదలందు ధైర్యగుణం-

సూ : మరి డబ్బో- మనదగ్గర యిచ్చి తంతే కానీలేదు మరో వారం దాకా జీతాలు రావు పూర్వజన్మ కృత పాపం, గ్యాసు రూపేణ పీడకం-

సుం : ఈ వెధవ సిలిండరు పీక లాగ డబ్బులు లేనప్పుడొచ్చిన చుట్టా లున్నప్పుడే అయిపోయి కూచుంటుంది వెధవ పరీక్ష. అగ్నిపరీక్షలాగ ఆదివారం దుర్ముహూర్తం చూసుకొని మరీ అరిపోతుంది.

సూ : నేం చెప్తాను. గ్యాసు పొయ్యిని నమ్ముకోవి. ఉన్న కుంపట్లనీ, కిరసనాయిలు స్టవ్వులనీ దానం చెయ్యొద్దని. విన్నావుకాదు. స్త్రీ బుద్ధిః ప్రళయాంతకం అన్నారు ధర్మశాస్త్రంలో.

సుం : వాళ్ళంతా లేస్తే బాగుండదు ఏ గాడిద కాళ్ళయినా పట్టుకోండి.

వెళ్ళండి. సిలిండర్ల వేనకి అడ్డం వెళ్ళి వాళ్ళని మవింటికీడ్చుకు రండి.

సూ : నువ్వోపనిచెయ్యి. మీ బావగారి షర్టు నా షర్టు ప్రక్కన ఒంకికి వ్రేల్లాడుతోంది. అది తెచ్చి నా కిచ్చెయ్. అది తొడుక్కుని నేను వీధిలోకి వెడతాను. కామెడీ అవ్ ఎర్రర్స్ ఈ ఆదివారం పూట మీ అక్క మొగుడు బావ తప్ప మరో గాడిదకొడుకు కనబడ్డం లేదు. పాపం క్షమించుగాక.

సుం : తండ్రీ ఏడుకొండలవాడా క్షమించు గ్యాసు పొయ్యి కోసం నా గాజులమ్మేశాను సిలిండరు ఖర్చు కోసం చెయ్యరాని పను లు చేస్తున్నాం. ఇది నువ్వే మా చేత చేయిస్తున్నావు. నువ్వే కర్తవి. మేం కర్మలం.

సూ : అవునే గ్యాసుపొయ్యిలో భగవం తుడున్నాడు కానీ వెంగళు. మీ బావగారి షర్టులోనూ భగవంతు డున్నాడు చప్పున కళ్ళు మూసు కొని తెచ్చి— చూడకుండా విగ్ర కళ్ళని తొడుక్కుని అలా వీధిలో కెళ్ళాననీ. నా కిలాంటి మందమతి తనం వుందని నువ్వు ఘట్టిగా జాడించి నన్ను బూతులు తిట్టు నేను కిక్కురుమనను.

సుం : ఇదిగో షర్టు వెళ్ళిరండి.

సూ : నువ్వు ఎదురుగా రావే- శకునం మంచిదయితే రోజల్లా వేయి శుభ ములు కలుగుగావుత. ల ల లా! లలలా! లలలా!

(వి రా మ ం)

సూ : అదిగో వేన్ వస్తోంది. అపాదేమో అడ్డంగా వెళతాను.

(వేన్ వచ్చి సడన్‌గా ఆగుతుంది)

వేన్‌లోంచి

ఏయ్ కళ్ళు కినడటంలేదా- వాళు కొవ్వెక్కిందా? కాస్తుంటే కాలో చెయ్యో విరిగేది.

సూ : గుడ్ మోర్నింగ్ సార్. గజచర్మాం ధరధరరావుగారికి సిలిండరుపంపి స్తున్నామని మూడురోజులక్రిందట

---

❊ డాక్టర్: "మీరు పంపిన చెక్ బ్యాంక్ నుండి తిరిగి వచ్చేసింది"

పేషంట్: "మీరు నయం చేసిన రోగంకూడా అలాగే తిరిగి వచ్చేసికది"

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3.

చెప్పారు వాళ్లు ఇల్లు మారారు. నన్ను యిక్కడ నిలబడి మీ పేరు ఆపుచేసి తీసుకు రమ్మన్నారు.

వేన్‌లోంచి-

గజచర్మాంబరధరరావు గారిది బిల్లు లేదండీ! ఆదివరాహ నారాయణస్వామి పేరవుంది. గంగాబాయమ్మగారి పేర వుంది కనకాంబరధరరావుగారి పేర వుంది

సూ : ఆ కనకాంబరధరరావు గారిదేనండీ వెధవ మతిమరుపు. అంత పొడుగాటి పేరు జ్ఞాపకముండి చావదు. యిల్లు మారారు. ఆ సిలిండరిక్కడ తగలెయ్యండి. వెధవ పోలీసాఫీసరు జులుం. ఆ బిల్లు నా మొహాన కొట్టండి డబ్బు నే నిచ్చుకుంటాను! ఆ మేడవాటాలో బాలాత్రిపురసుందరి అని ఒకావిడ సిలిండర్‌కోసం చూస్తుంటుంది. ఆవిడకిచ్చి వచ్చేయండి. ఇదిగో సొమ్ము.

వేన్‌లోంచి-

అలాగే సార్! పోలీసాఫీసరు కనకాంబరధరరావుగారు. అలాగే జాగ్రత్తగ యిస్తాం సార్! ఆలస్యమైనందుకు మామీద కోపంచేసుకోవద్దని చెప్పండి సార్! గ్యాసు కోటా ఆలస్యమైంది.

సూ : నే చెప్తాలేవయ్యా ఆయన స్పెషల్ సి. ఐ. డి. ఆఫీసర్. (గ్యాసు)

వేన్‌లోంచి-

జాగ్రత్తగా యిస్తాంసార్. యిదుగో రశీదు.

సూ : ఆల్‌రైట్. సిలిండరు సమస్య తీరింది. శకునం మంచిదే కాని- ఈ చొక్కా నాదికాదు. ఈ జేబు నాదికాదు. ఈ పర్సు బరువుగా వుంది సాయంత్రందాకా యింటికెళ్ళకపోతేనే మంచిది ఈలోగా యీ పర్సులోంచి తీసిన పాతిక రూపాయలు ఎవరికాళ్ళో పట్టుకుని పంపేసినట్లయినా. నా పరువు దక్కుతుంది పొరపాటున మీ షర్టు వేసుకు వెళ్ళాను అన్నగారూ క్షమించండి. ఇందులో మీ పర్సు గూడా వున్నట్లుంది సారీ ఫర్ది ఇన్కన్వీనియన్స్ యే మనీ ఇన్ కంటాక్ట్ పెళ్ళికూతురిలా చెక్కుచెదరకుండా వుంది అని చెప్తాను. అప్పుడు సుందరి మీ మతిమరుపూ మీరూనూ- అని కోప్పడుతుంది. కాని ఈ రోజల్లా పాతిక రూపాయలకోసం వేటాడాలి. వెధవ గ్యాసు స్టవ్వు. నా సంతానమే కాదు. నా మునిమనుమల్లో కూడా ఎవ్వరూ భవిష్యత్తులో గ్యాసుస్టవ్వు వాడకూడదని వీలునామా రాసేస్తా. డవున్ విత్ ది గ్యాస్ స్టవ్...